
కీర్తనలు

# సాయి కథా సుధ





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని గీతా దీక్ష వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. దీనిద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) గీతా దీక్ష వారి వెబ్ సైట్: http://geetadeeksha.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో గీతా దీక్ష వారి వెబ్ సైట్ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## గీతా దీక్ష వారి వెబ్ సైట్:

## http://www.geetadeeksha.com



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014



# సాయి కథా సుధ

ద్విపద కావ్యము :

రచన :

అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు
M.Tech



## సతీ సమేత అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు


Address :

Flat No.5; Plot 61,

Siddardha Apartments,

Siddardha Nagar,

Hyderabad - 500 038, A.P, India

E-Mail : deekshitulu_a@yhaoo.com

Mobile : 9393021360

Website: http://www.geetadeeksha.com/

Latest January 2008 book printed version.

శ్రీరస్తు శుభమస్తు



# సాయి కథా సుధ

ద్విపద పాఠ్యము :


రచన :

అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు M.Tech




## ముందుమాట

భాష యొక్క ప్రధానోద్దేశ్యం భావ ప్రకటన. భావం అనుభవం వల్ల జనిస్తుంది. అనుభవం ఎవరికి వారు పొందేది ఆ అనుభవం ఇంకొకరితో పంచుకోవటానికి సైగలు చేసేవాడు ఆది మానవుడు. సైగలనుంచి అరుపులు, అరుపుల నుంచి ఏకాక్షర పదాలు, అట్లా పెరిగి చివరికి భాష పుట్టింది. భాష సంస్కరించబడింది.

సంస్కరించబడిన భాష చాలా కాలం మౌఖికంగానే ఉండిపోయింది. ఈ నాటికీ అట్లా లిపిలేని భాషలు చాలా ఉన్నాయి. ప్రకటిత భావం భద్రపరచుకోవటానికి, సందేశం పంపించడానికి లిపి అవసరం అయింది. ఆ లిపి సంస్కరించబడింది. అన్యదేశపదాలు వచ్చిచేరాయి. సంస్కరించ బడుతున్న భాషను మనిషి అనుసరిస్తూనే ఉన్నాడు. మొదట్లో భాషలో ధ్వని మాత్రమే ఉండేది. ఒక పద్ధతి ప్రకారం ధ్వని చేయుట వల్ల సంగీతం



వచ్చింది. ఆ సంగీతం నుంచి పాట, పాటనుంచి పద్యం పుట్టాయి. ఆ పద్యాన్ని నియంత్రించటానికి ఛందస్సు పుట్టింది.

అలా పద్య కవిత్వం సగటు మనిషికోసం మార్పు చెందుతున్న రోజుల్లో 'ద్విపద' అవతరించింది. ఇది పద్యమే కానీ పద్యంలో సగం. రెండేపాదాలు. అవి ఛందో బద్ధమైనవే. ప్రాస, యతి, గణ నియమాలు తు.చ.తప్పక పాటించాలి. ద్విపదలో పాదానికి నాలుగే గణాలుండటంవల్ల ఇది ఒక గీతంలా ఉంటుంది. ఇట్లాంటి ద్విపదలో శ్రీనాధుడంతటి వాడు పల్నాటి చరిత్ర వ్రాశాడంటే దీని ఆకర్షణ సగటు మనిషికి ఆ రోజుల్లో ఎంతటిదో అర్థమవుతుంది. నేను పద్య కవిత్వం మీద మక్కువతో ఉడుతా భక్తిగా ఈ మహా సముద్రంలో ఒక ఉగ్గుగిన్నెడు నీళ్ళు పోశాను. ఒకరోజు ఆ పరమాత్మ దయ, ప్రేరణవల్ల ద్విపదలో ఏదైనా చేయాలనిపించింది. నేను సాయి ఆరాధకుడిని మనిషిని ఉద్ధరించటానికి

భువికి వచ్చిన సాయి చరిత్ర ద్విపదలో దినసరి పారాయణ కోసం వ్రాద్దామనిపించింది. వెంటనే ఆలోచన ఆకారం దాల్చింది. అదే "సాయి సచ్చరిత్ర". ఏడు చిన్న పుస్తకాలలో గురువారం నుంచి బుధవారం వరకు ఏరోజు కారోజు పారాయణగా వ్రాసి మంచి ప్లాస్టిక్ పెట్టెలో పెట్టి నాకు తెలిసిన సాయి భక్తులకిచ్చాను.

మీ చేతిలో వున్న దీన్ని నేడు మీలాంటి సద్భక్తులకిస్తున్నాను. దీనిని ఒక్కరోజు పారాయణ కోసం వ్రాశాను. ఇంతచిన్న పుస్తకంలో అంత చరిత్ర చెప్పలేను గనుక, ఒక్కరోజు పారాయణే దీని ఉద్దేశ్యం. కనుక సాయికథాసుధ అతి క్లుప్తంగా ఉంది. అసలు ఆ చరిత్ర తెలియని భక్తుడి కోసం వ్రాశాను. చరిత్ర తెలిసినవారు తెలుసుకో గలిగిందేమీ లేదు కానీ పారాయణ చేయవచ్చు.

పారాయణ కన్న భక్తికి పరాకాష్ట ఏముంది! బావిలోంచి ఎన్నినీళ్ళు తోడుకుంటే అంత



ఉపయోగము అట్లాగే ఎంత పారాయణచేస్తే అంత పుణ్యము. మనం ఎన్నిసార్లు బయటకొస్తే అన్నిసార్లు కాళ్ళు బురదయి కడుక్కోవాలి. బయటకి రాక తప్పదు. కాళ్ళు కడుక్కోకా తప్పదు.

పరనింద అనేది ఒక బురద. ఆ బురద అంటని వారెవరు? మరి అందుకే మనకి దైవ చింతన కన్న దారిలేదు.

దీనిని ఆడియో క్యాసెట్ రూపంలో తేవాలని ఆలోచిస్తున్నాను. ఆ షిర్డీవాసుని దయ ఎలావుందో.

ఇక ఇది మొదలు పెట్టండి.

జై సాయిరాం



# ప్రార్థన

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయేత్

కం॥ శ్రీహరి నరుల గలండన
నాహా! నీవయ్య సాక్షి అద్భుతమిదియే
ఊహ దలంచిన జాలును
సాహాయము చేతువయ్య సాయీనాథా!

కం॥ నీవే గురుడవు సఖుడవు
నీవే జ్ఞానప్రదాత నిఖిల జగతికిన్
నీవే రక్షవు దైవము
నీవే మాబోంట్ల కెల్ల నేతవు సాయీ!



కం॥ ఎందూలేడీతండని
తొందరపడు నాస్తికులకు తోచదు గానీ
ఎందైనా నీవేనని
సందేహము లేక నాకు సాయీ తెలిసెన్

మ॥ కరముల్ మోడ్చిన వానిపై కినుక నీకా
శోభ షిర్డీశ్వరా!
వరముల్ వేడెదనంచు రావొ వినవో
వాగ్దానమున్ జేతురా
తెరువున్ జూపర సాయినాథ దయతో
దీనున్ సదా గావరా
కొరవేమున్నది నీదు నామమొకటే
కొండంత సాయంబురా

కం॥ ద్విపదన్ పాడెద నీకథ
ఈ పని బహు కష్టతరము ఈశ్వర సాయీ!
చేపట్టి నాదు జేతిని
నాపై కృప జూపుమయ్య నమ్మితి నిన్నే

ఉ॥ మెచ్చును సాయినాధుడని మేలుగ జేతురు అన్నదానముల్
ఇచ్చును భోగ భాగ్యముల నెన్నియొనంచని పూజ జేతురున్
మచ్చిక బొంద జూచెదరు మానక ఆ షిరిడీ ప్రయాణమై
అచ్చెరువాయె శ్రద్ధయును ఆ సబురీ నెటు వీడిరో ప్రభూ!



**గమనిక : ద్విపద ఒక పాటలా పాడవచ్చని ముందే చెప్పాను. దానికి ఒక తేలిక రాగం (ట్యూన్) చెప్తాను. చాల తేలికగా ఎవరైన పాడవచ్చు. సుప్రసిద్ధమైన**

**"మా తెలుగు తల్లికి మల్లెపూదండ,**
**మా కన్న తల్లికి మంగళారతులు"**

**అనే పాటవలె పాడండి. సాయి మీ భక్తి చూస్తాడు కాని మీ గొంతు కాదు. కనుక సిగ్గు పడక, పాడుకోండి.**

## అంకితం

కం॥ చుండీ సుందరరామా!
అండగ నావెంటనుండ నల్లితి కవితల్
ఉండక సాయికి బోతివి
నిండిన కన్నులతొ దీని నీకర్పింతున్



## సాయి కథా సుధ

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

సాయి కథా సుదన్ చక్కగా మీకు
నాయాస ఫలియించ నయము మీరంగ

ద్విపదలో చెప్పెదన్ దివ్యమౌ రీతి
ఆ పరంధాముని ఆనచే నేడు

కాల గర్భంలోన కలిసిపోయింది
పలికెదనందులో పరమాత్మ కరుణ



మును పామరులు పాడి ముదముగా ద్విపద
జనులకందించారు సంతసంబెంతొ

తప్పులుంటే నావి దయజూడరయ్య
ఒప్పులన్నీ సాయియొసగింది నిజము

ఎల్లవారిని గాచు ఈ సాయి ఎవరు?
మల్లికార్జునుడయ్య మా శైవులకును

ఏరూపు కొలిచినా ఏ పేరునిడిన
ఆరాధనే వేరు 'అయ్య' ఒక్కండె

పరమత సహనమ్ము పాటించు వాడె
సరియైన భక్తుండు సాయికీ ప్రియుడు

## అవతరించిన ఆ బాలుడెవరు

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

మహారాష్ట్రదేశాన మారుమూలుంది
మహనీయు గ్రామమై మన్నిన షిరిడి

ఎనయ,పద్దెన్మిది ఏబదిలోన
కనపడెన్ తొలిసారి ఘనుడు బాలునిగ

వేప చెట్టొక్కటి వేదికయ్యింది
ఎపుడూ కలవడయ్యె ఎవరితో అతడు

ఎపుడుతిన్నది లేదు ఏరాత్రినైన
చాపల్యమేలేదు శాంతచిత్తుండు



నలుగురు వింతగా నానావిధాల
తలచినా మౌనమే దరి చేరడెవని

ఊరేదొ తెలియదు ఉన్న పేరేదొ
ఏరికీ తెలియదు ఇదె చర్చ అయ్యె

ఒకనాడు 'ఖండొబా' ఉన్నట్టి గుడిలొ
మూక గణాచారి ముందుచేరారు

ఊరివారందరు ఉత్సాహమలర
వారికప్పుడు చెప్పె వాస్తవాలన్ని

ఒకచోట తవ్వగ బోధ చేయంగ
పెకలించు కొనివచ్చె వెలుగులోకపుడు

నాలుగు దీపాలు నయము మీరంగ
మేలైన జపమాల మిత్రులున్ జూడ



**ఈపాపడిచ్చోట ఇదివరలోనె**
**తాపసై ఒంటిగా తపము చేశాడు**

పన్నెండు ఏళ్ళుగా పరులకూడకనె
విన్నవారందరూ వింత జెందారు

పదియారు ఏళ్ళుండు బాలుడే రీతి
పదిరెండు ఏళ్ళు తపముజేయగలడు

దైవమీ తీరుగ దివినుండి భువికి
అవతరించాడేమొ అనుకుంటిరంత

తిరిగి కప్పిరి భూమి దేవుండనంచు
మరల మరల వాని మహిమ వేడారు

ఒకరోజు బాలుడు ఉన్నట్లు గానె
చీకాకు పడితాను షిర్డివీడాడు



## చాంద్‌పాటిల్ కథ

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

'చాందుపాటిలు' అనే సాయిభక్తుండు
పొందెసాయికరుణన్ పుణ్యమే 'పండ'

మునసబు'ధూప్ 'అనే మూలగ్రామముకు
తన అశ్వమే తప్పి దానికై వెతికె

'జీను' తో తిరుగుచు చింతనుండంగ
తానె ఆతని చేరె దయశాలి స్వామి

**"హయముకై వేదనన్ అందనేలయ్య**
**పోయి కాలువ వద్ద నున్నది చూడు"**

పాటిలట్లే చేసి బడసి ఆ హయము
మాటరాకాతని మహిమ గుర్తించె

'చిలుము' పీల్చగ తనన్ చేరబిల్వంగ
చెలిమితో దరిజేరె శ్రీచాందుగారు

నీరు కావాలయ్యె నిప్పుకావాలి
నీరు చిమ్ముచు వచ్చె నేలపై కొట్ట

ఇనుప చువ్వతొ, తవ్వ యేతెంచె నిప్పు
చెనకొని వెలిగించె చిలుమును స్వామి



వేడెను 'పాటిలు' విభునుండ నచటె
కూడి తానుండెను గురువౌచు స్వామి

భార్య మేనల్లుని పరిణయంబునకు
భార్యతో వెడలెను పాటిలు షిర్డి

తరలిరి అందరూ తాకూడ స్వామి
వారితో జతగూడి వచ్చె షిర్డీకి

## 'సాయి'నామకరణము

**పల్లవి :**
శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**
'మహలసాపతి' గారి మాన్యంబులోన
సహచరుల్ జేరిరి సామి జరుపనై విడిది



స్వామి నాహ్వానించె 'సాయి' రావయ్య
ఆమాట నాటితో అయ్యె ప్రసిద్ధి

మూడేళ్ళ క్రిందట మునుమాయమయ్యె
చూడ దర్శనమిచ్చె చుట్టమై నేడు

షిరిడి వాసులు తాము చేసిన పూజ
లరయ సాధ్యంబౌనె ఆ మాట నిజము

పెళ్లివారందరూ వెళ్ళినా గాని
కళ్ళకు వెలుగౌచు ఘనుడుండె నచటె



కుదిరించె నాసాయి కుష్టురోగంబు
వదిలించె రుగ్మతల్ బాధలందరికి

బట్టకట్టేతీరు 'వస్తాదు' లాగ
చుట్టమై ఆర్తులన్ జూచిరి సాయి

'శ్యామా' అనేవాడు సాయిని గొలిచె
ప్రేమతో 'దేవా' గ పిలిచేటివాడు

## షిరిడీలో స్థిర నివాసం

**పల్లవి :**
శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**
'జానకీదాసుడు' సాయి భక్తుండు
మనె, 'మహాల్సాపతి' మంచి శిష్యునిగ

‘తాత్యా’ అనేవాడు తల్లితో గూడి
నిత్యమూ పూజించె నీవె దిక్కనుచు

ఎండలో వెదకుచు ఈ సాయికామె
నిండగా కడుపుకు తిండి పెట్టేది

పూలమొక్కలు తెచ్చి పూనికన్ సాయి
మేలైన తోటను మెల్లగాపెంచె

షిరిడి నందనవని చేసెనా సాయి
తిరుగాడె మాలిగా దివ్యుడా సాయి



## గెలుపు ఓటములు రెండూ ఒక్కటే

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, ‘చెప్పరా’ అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

గెలుపు ఓటములతో కీర్తిమంతులకు
విలువలేదని జెప్పు విదితంగ సాయి

మల్లయుద్ధము చేసి మల్లు ‘తంబోలి’
వల్ల ఓటమి పాలపడెను ఆ సాయి

అది లీల కాకున్న అవునే నిజంబు
ఎదిరించగలవాడు ఏడి దేవునితో

వేషధారణ మార్చె విశ్వాత్ముడైన
ఆ షిర్డివాసుడు ఆనాటినుంచి



బిగువైన ‘లంగోటి’, పెద్దదౌ ‘కఫని’
సిగపైన ధరియించె చిత్రమౌ పాగ

ఎడమవైపున చుట్టెఎంతో ఘనముగ
‘పిడప’ గా సాయి కే వింతైనగురుతు

గోనెతుండు పరచి కూర్చుండు సాయి
కానవచ్చెడి దేవుగానిలిచె తాను

మహిమలెన్నో చూపి మానవాళికిని
సహనమ్ము నేర్పెను శాంతి బోధించి

నమ్మినవారికి నయములు జరుగు
నమ్మనివారిని నమ్మించనేల?



## ధౌతీ ఇలాచేయగలరా!

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, ‘చెప్పరా’ అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

యోగశక్తి తొసాయి యొనరించెనెన్నొ
బాగైన లీలలు భక్తితో వినుడు

‘ధౌతీ’ అనే విద్య తక్కిన వారు
చేతురు గుడ్డను చేర్చి గొంతుకను

సాయి ‘ధౌతిని’ చూడ సమకూడు భయము
సాయి ఊపిరితిత్తి చక్కగా తీసి

ఎండబెట్టును బైట ఇంతియేగాక
నిండుగా అమరించు నిపుణతన్ తిరిగి

దీనిచూచిన వారు తెలిసి ఆ యోగి
ఘనమైన శక్తిని, కని భక్తులయిరి

## ఖండయోగం కడుభయంకరం

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

ఖండయోగమునందు ఘనుడైన సాయి
ఖండించుకొని తన కర్మేంద్రియములు

తిరిగి అమరజేయు దివ్యమౌ రీతి
అరయ భీకరమైన ఆ విద్య జూపి

మంత్రముగ్ధుల జేయు మహిమను జూపి
తంత్రమేమో గాని ధన్యులన్ జేసె

ఆరబెట్టినయట్టి అవయవాల్ జూసి
వెరపంది యొక్కడు వెనుదిరిగాడు



బాబాను ఎవ్వరో వధియించినారు
కాబట్టి మౌనమే కడు శ్రేష్ఠమనుచు

మెల్లగా పోయెను మిన్నక నుండి
చల్లగా మరునాడు సాయి జూడొచ్చె

భయపడనేలరా బాగుగానుంటి
ఆయన చూపులు అడుగునట్లుండె

ఇటువంటి లీలలు ఎన్నియో కలవు
పుటలకు మితిగాని వున్నదా అంత

## శవమా? దైవమా

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

పదినెంది అరువది మార్గశిరమున
అది పౌర్ణమియె సాయి అలరించె మహిమ



భక్తమహాలసాపతి నొక్కనాడు
భక్త ప్రియుడు సాయి పనివేళ పిలిచె

**మామ! నా మాటను మన్నించవయ్య**
**నామేను కాపాడు నయముగా నీవు**

**మూడురోజులపాటు ముఖ్యుడై నీవు**
**కడగి కాపాడుము కర్తవ్యమనుచు**

నేలపై కట్టెలా నెలకొనెన్ మేను
చలియించిరందరున్ చనిపోయెనంచు

ఊపిరే లేకుండె ఉండెకట్టెవలె
కాపాడుటేరీతి కట్టె దేహంబు

భక్తుండు మాత్రమే బహుశ్రద్ధతోడ
భక్తితో కాపాడె బాబా తనువును



మూడవ రోజున ముదముగా లేచి
నడయాడె నాసాయి నగవుచూ తిరిగి

పరకాయ విద్యనే బడసె సాయనుచు
వరభక్తులున్ నేర్చ భక్తిమొక్కేరు

యోగికసాధ్యంబు ఉండదేదియును
యోగిరాజుకు కానిదుండునే భువిని

## దీపాలకి నూనెకావాలా

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

వెలిగించ దీపాలు విఫణిన్ వణిజుల
తైలంబు నర్థించు దరిజేరి సాయి

అడిగి తైలము తెచ్చి అందంబుగాను
అడయించు చీకట్లు ఆ మసీదునను

మసిజీదు అంతట మన సాయిబాబ
చేసె వెల్గుల రాశి చెలగంగ శోభ

వ్యాపారు లందరు వల్లకాదనుచు
చెప్పుటెట్లో అని చింతించినారు

మరునాడు సాయితో ‘మావద్దలేదు’
తరలిపొమ్మన్నారు తైలంబునీక

నవ్వెను ఆ సాయి నవమోహనముగ
అవ్వెన్క దీపాలనపుడు చేదాల్చి



నీటి పాత్రను తెచ్చి నీరు త్రాగారు
నీటిలో ఉమ్మి ఆ నీటితో నింపి

దీపాలు వెలిగించ దిమ్మెర వోయి
కాపాడ వణిజులున్ కాళ్ళబడ్డారు

**తెలియుడు జనులార! దీపకాంతెపుడు**
**కలుగును పరులకై కాలంగ వత్తి**

**పరులకై జీవించి వారికి మేలు**
**జరుపగా కలుగును శాంతి ఎల్లపుడు**

**తప్పు చేసినవారు దానిని తెలిసి**
**ఎప్పుడూ చేయక హితవు చేయాలి**



జ్ఞానబోధను జేయ సాయినాధునికి
ఏనాడు సరిలేరు ఇలనంతటికిని

గురుదేవుడా సాయి కూడి కాపాడు
శరణని వేడిన చాలును, నిజము

## ఎవరినీ ద్వేషించరాదు

**పల్లవి :**
శ్రీసాయి దయజూపి, ‘చెప్పరా’ అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**
‘రోహిల్ల’ అనువాని రోతయౌ గొంతు
సహచరుల్ భయపడి చచ్చునట్లుండు



బాబాతో మొరవెట్ట బాధతో వారు
బాబానుడివిరిట్లు **వదలండి వాని**

**గయ్యాళి భార్యతో గడుపు జీవితము**
**‘అయ్యో’ అనుచు జాలి నరయంగ వలదె!**

బాబా చమత్కార పరిధి చూడండి
ఆ బండ మనిషికే ఆలియున్ లేదు

పాపమాతని గొంతు వదలునా వాని
ఆ పత్ని రీతిగా అంతమౌ దాక

తలకొక్క లోటుండు ధరణి జీవులకు
వలను కాదది వీడ బ్రతికుండు వరకు

## గంగా యమునలు కాళ్ళనుంచి

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

ఆ మహారాష్ట్రాన హరిదాసు ఒకడు
శ్రీమంతుడైయుండె శ్రేష్ఠుడాతండు

దాసుగణుడు పేరు తను సాయి కొలుచు
అసమాన భక్తితో ఆ సాయి నెపుడు

తలచెను వెడల ఆతండు ప్రయాగ
తెలుప సాయికి వచ్చె దీవించ మనుచు

గంగమ్మ యమునతో కలిసేటి చోటు
సంగమం బయ్యది చాల ప్రసిద్ధి



సాయి నవ్వుచు బల్కె శ్రమయేల నయ్య!
చేయరాదా యిట శ్రేష్ఠమౌ రీతి

నీ కోరు స్నానాలు నీవుండి ఇచటె
నీకోసమౌ నదుల్ నేను తెప్పింతు

పాదయుగ్మమునుండి ప్రవహించ సాగె
ఉదకంబు ఝరివోలె ఉప్పొంగిరాగ

చెమరించె కన్నులు చెప్పెనాసువుగ
కమనీయమౌ స్తుతిన్ ఘనముగా నచటె

## శ్రీసాయిబాబా ప్రార్థనాష్టకమ్

1. శాంతచిత్తా మహాప్రజ్ఞా సాయినాథా దయాధనా
దయాసింధో సత్యస్వరూప మాయాతమవినాశనా॥



2. జాత గోతాతీతా సిద్ధా అచింత్యా కరుణాలయా
పాహిమాం పాహిమాం నాథా శిరిడి గ్రామనివాసియా॥
3. శ్రీ జ్ఞానార్క జ్ఞానదాత్యా సర్వమంగళ కారకా
భక్త చిత్త మరాళా హే శరణాగత రక్షకా॥
4. సృష్టికర్తా విరించీ తూ పాతాతూ ఇందిరాపతీ
జగ్రతయాలయానేతా రుద్రతో తూచ నిశ్చితీ ॥
5. తుజవీణే రితాకోఠే ఠావనాయా మహీవరీ
సర్వజ్ఞతూ సాయినాథా సర్వాంచ్యా హృదయాంతరీ॥
6. క్షమా సర్వపరాధాంచీ కరానీ హేచీమాగణే
అభక్తి సంశయాచ్యాత్యాలాటా శీఘ్రునివారిణే॥
7. తూధేను వత్సమీతాన్వే తూ ఇందుచంద్రకాంత మీ
స్వర్నదీరూప త్వత్పాదా ఆదరేదాసహా సమీ॥
8. తేవ ఆతా శిరీమాజ్యా కృపేచాకర పంజర
శోకచింతా నివారావీ గణూహా తవకింకర

**జయ జయ సాయి సద్గురు పరమాత్మ సాయి**



(అత్యంత మహిమాన్వితమైన ఈ ప్రార్థనాష్టకమును నిత్యమూ పఠించు భక్తులకు శ్రీ సాయి అనుగ్రహము వలన అన్నికోరికలు సత్వరముగా సిద్ధించునని పెద్దల వాక్యము)

## శ్రీ రామనవమి చేద్దాం రండి...

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

'గోపాలరావ'నే గొప్ప భక్తుండు
పాపంబతని ఇంట పాపలే లేరు.

'దామూ' అనే వాడు తనుకూడ అటులె
ఏమినోచినగాని ఎరుగండు బిడ్డ

బాబా శరణు వేడి ప్రార్థించినారు
బాబా కరుణ వల్ల బడసిరి సంతు

ఆనందమే తాక అంబర సీమ
ఆనాటితో సాయికర్పించి రన్ని

నిండైన మనసుతో నిజభక్తులెరి
'జెండా'ను యిప్పించి జేజేలు పలికి.

శ్రీ రామనవమిని చేయదల్చారు
చేరె, 'నిమోన్కరు' జెండాను ఇచ్చె

ఉన్నవే షిర్డిలో ఉదకంబు నిచ్చు
చిన్న బావులు రెండు చేయుట ఏమి?

మంచినీరుండేటి మంచిదౌ బావి
మంచి వేసవిలోన మరువక ఎండు



రెండవ బావిలో లెస్సగా నీరు
నిండియు లవణాన నిరుపయోగంబు

చేరుకుందురు చేయ శ్రీరామనవమి
నీరునిచ్చుట ఎట్లు నింద రాకుండ

సరిజేసె తీపిగా సాయినాధుండు
వెరపేల అనుచును 'వేసి' పుష్పాలు

సలిలమయ్యేను బావి సాయి దీవెనతొ
పలికిరి జేజేలు పరమాత్ముడనుచు

అయిననూ ప్రజహెచ్చి ఆ షిర్డిలోన
పోయించ వలసొచ్చె ఉదకంబు వెలకు



'తాత్యా' అమరజేసె తాజేరి అచట
నిత్యావసరములు నేర్పుతో చూసె

శ్రీ రామనవమన్న షిరిడిలో గొప్ప
పేరున్న పండుగ పురిని నేటికిని

## చందనోత్సవం

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

చందనోత్సవమును చక్కగా జరుపు
కొందురు ముస్లిమ్‌లు కోర్కెతీరంగ

ముస్లిముల్ జరిపెడి ముచ్చటయ్యేదియె
ముస్లిం ఫకీర్లను, ముఖ్యులన్ కొలువ



ఊరేగి కొనిపోయి ఒక్క పల్లకిలొ
పుర వీధులందున పూని ఎల్లరును

నింపి చందనముతో నిండు పళ్ళెరము
నింపుచున్ మది భక్తి 'నింబారు'పైన

మసిజీదు గోడపై మత పెద్దలంత
పూసి చందనమును ఉత్సాహమలర

ధూపముల్ సాంబ్రాణితో నిండు వీధి
ఆప లేనట్టిదౌ ఆనంద మలర

శ్రీరామనవమికై చేరు 'హిందువులు'
ఊరేగు ముస్లిముల్ ఒక్కటౌతారు

మతసామరస్యంబు మన్ననల్ హెచ్చె
జతకల్పెనా రీతి సాయినాధుండు

పది వేలమందైన పంతాలుపోక
కుదిరించ ఆసాయి కూడి రొక్కటిగ

ఒకలాగె పుట్టుక ఒకలాగె చావు
ఒకలాగె జీవించ ఉన్నతంబవదె?

సాయినాధుని మాట సత్యంబు కాదె!
ఈ యిలన్ దేవుండు ఎరుగ నొక్కండె

సర్వేశ్వరుడు సాయి సాకారుడైన
సర్వోత్తముని గొల్చి చరియించవలెను



చీకటి దారిలో చేరగమ్యంబు
చేకూర్చునా సాయి చేయూత నిచ్చు

## సాయికి ప్లేగు ఒకలెక్కా?

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

'ఖాపర్డె' అనువాడు కడు భక్తి కొలిచి
కాపాడుమని వేడె కన్నీటి తోటి

తన సుతునకు 'ప్లేగు' తగిలి రోదించె
తన సతితో జేరి దయజూప వేడె

శరణు వేడిన వారి సాయితోడగును
కరుణించి తను గొనె కఠినమౌ వ్యాధి



తన 'కఫనీ' యెత్తి తాజూపె సాయి
తన ఒంటిపై 'ప్లేగు' తనుగొన్న వ్యాధి

భక్తులార! వినండి భయమొంద వలదు
భక్తులన్ విడువడు బాధలెన్నైన

వారి వ్యాధులు గాని బాధలే గాని
భరియించి కాపాడు బాబాను నమ్ము

'అల్లా భలా' చేయు అందరికంచు
ఎల్లరూ వినరండి ఈ సాయి మాట



## నిప్పులో పడినా భయంలేదు...

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

చావును తప్పించు జనకుండు సాయి
అవని ఆయన దయన్ అవును ఏదైన

దీపావళీ నాడు దివ్యుడాసాయి
కాపాడె భక్తుని కరుణతో పూని

'ధుని' వెలిగించుచు తొందర జేసి
తన చేయి నిప్పులో తాను ఉంచారు

కాలిన చెయి చూచి కన్నీటి తోడ
**ఏల చేసితివిట్లు** ఏడ్చెను 'శ్యామ'

‘శ్యామాను’ ఓదార్చి సాయినాథుండు
ఈ మాటజెప్పెను ఎరుగ భక్తుండు

**దవ్వున భక్తుండు దయవేడినాడు**
**నువ్వె నాదిక్కంచు నోరార బిలిచి**

**కన్నీరు మున్నీరుగాను ఏడ్చాడు**
**చిన్నపాపడు జారి చితిలోన బడగ**

**కుమ్మరి నిరుపేద గుణవంతు డతడు**
**రమ్మన్న సాయికి రాకుండుటగునె?**

**నను నమ్మువానిని నాదయజూపి**
**పూని రక్షించెదన్ వుండితోడుగను**



‘భాగోజీ’ అనువాని భాగ్యంబదేమొ
తాగూడి సాయికి తన చేతితోటి

వెన్న రాయుచు గొల్చె వేల్పు చేతికిని
తన్నట్లు కరుణించె ధన్యునిన్ జేసి

కొన్నాళ్ళ తరువాత కుమ్మరి ఒకడు
కన్నీటితో తనగాధను తెలిపె

**నాబిడ్డ గాచావు నను కరుణించి**
**నా బాధ తీర్చావు నాథ ఓ సాయి!**

నిప్పునుండీ కాచు నెనరుతో సాయి
ఎప్పుడైనా గాని ఈవె దిక్కన్న



## కనిపించిన దైవం.....

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, ‘చెప్పరా’ అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

సాయి చెప్పిన మాట చక్కగా వినుడు
చేయెత్తి మొక్కుచు సిరికల్గునటుల

‘అల్లా’యె ఆ సాయి ఆయనే ‘యేసు’
ఎల్లరు కొలిచేటి ఈశ్వరుండతడే

వాని చేరెడి దార్లు, వందలున్నాయి
పూనుడు ఏదేని పుణ్యమే కలుగు

సాయి గాథలు విన్న చదివినా గాని
సాయి కీర్తిని పాడి చక్కగా కొలిచి



పరమాత్మ దయగానే బాట అయ్యదియె
పరమ గురుడు చెప్పు బాటయే మేలు

గురువారమున సాయి గురుదేవు గాధ
కోరి చదివినంత కూడునేదైన

షిరిడీ నివాసుడు చెప్పిన నీతి
నెరపిన కలుగును నీకెంతొ శుభము

‘అల్లా భలాకరే’ అనెడి ఆసాయి
ఎల్లరన్ కృపజూచు ఏల సందియము?

## బిచ్చమడిగేది భక్తి – తిరిగి ఇచ్చేది ముక్తి

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

జనుల పాపము బాప సాయినాధుండు
తాను భిక్షకుడయ్యె ధరియించి జోలె

బిక్షమెత్తెను సాయి వీధులన్ తిరిగి
భిక్షకుండయ్యును వేల్పాయె ప్రజకు

'రేకుడొక్కొ' క చేత రెండవ చేత
చేకొనె జోలెను చేరె వీధులను



అక్క! రొట్టిమ్మని అరుపు వింటూనె
ఒక్కసారిగ కూడియున్న స్త్రీలంత

తమ భాగ్యమట్లుగా తాము భావించి,
విమలంపు భక్తితో వేతురు భిక్ష

ఒకతల్లి వేయును ఉన్న రొట్టెలను
ఒకతల్లి పోయును ఉన్నట్టి 'పులుసు'

ఐదారు ఇండ్లనే అడుగునా సాయి
అదె భాగ్యమని తల్చు అతివెవ్వరైన

'అల్లా భలాకరే' అనిజెప్పి తాను
ఎల్లరన్ దీవించు ఈతీరు సాయి

నైవేద్యమిప్పించి నెనరుతో సాయి
అవిరళంబుగ బెట్టునన్ని ప్రాణులకు



కుక్కలు పిల్లులు గుంపుగా మూగి
అక్కడ చేరగ అవియున్ దినేవి

మసిజీదు తుడిచేటి మహిళ ఒక్కామె
చేసిన శ్రమకును చేకొనున్ కొంత

ఎవరైన క్షుద్బాధ నీసాయి జేర,
తావచ్చి తినిపించు తను వారికెల్ల

మిగిలింది కలగల్పి మెతుకైన గాని
యోగీశ్వరుడు తిను ఉన్నంత ముద్ద

రుచులతో పనియేమి రుచిలేని సాయి
తాచేయు నన్నిటిన్ తను యోగి వోలె

జగతి కాహారంబు సమకూర్చు వాడు
జగతి భిక్షను వేడ జతలేని వింత



## కనరాని పాపం

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

తనకొరకే తిన తప్పురా ఎపుడు
వినరయ్య! ఈ మాట విలువైన మాట

మన తల్లి అట్లన్న మన పుట్టకేది
మన తండ్రి అట్టన్న మనుగడే లేదు

ఎంత సజ్జనులైన ఎరుకలేకుండ
ఎంతెంతొ పాపము ఇల చేతురయ్య!

కాంతలైనను గాని ఘనులైన గాని
వింతకాదిది సత్యమెంతయో కనుడు

దంచుచూ విసరుచూ తామూడ్చి గృహము
మంచిగా తోముచూ, మంటనంటించి,

కనలేని జీవులన్ కాల త్రొక్కుచును
మానవుల్ చంపేరు మాటిమాటికిని

ఆ పాపమెటు బోవు అందుచే వారు
ఎపుడు తామొరులకు ఇంతబెట్టాలి

అది దినన్ పాపంబు అంటినన్ గాని
వదిలించుకోజాలు పరమయోగెపుడు

తమ బెట్టి ఒరులకు దయజూచు వారు
తమ పాపముక్తులై ధన్యులౌతారు.



## మాటవినకపోతే అంతేమరి

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

సాయి మాటేకదా శాసనంబగును
చేయకా తీరుగ చింతయే మిగులు

షిరిడి కొచ్చుట మనచిత్తమే కాని
తిరిగి పోవుట సాయి దీవెనై నాకె

'తాత్యా' హఠాత్తుగా తాజూచి సాయి
అత్యవసరముగా అనుమతి అడిగె



'కోపరు' గ్రామము కొరకు 'టాంగా'ను
చేపట్టితినియంచు చెప్పె సాయికిని

**ఈరోజు పోకుము ఈ గ్రామమొదలి**
ఈ రీతి బల్కెను హితవును సాయి

పెడచెవిన్ పెట్టాడు వినలేదు మాట
వెడలెను 'టాంగా'లో వేగిరంబుగను

బెణికిన కాలితో వీధిలో నొరిగె
వాని గుర్రము దాన బడసె గాయాలు

సాయి మాటను విని చరియించకుండి
గాయాలు మిగిలెను కడకు బుద్ధొచ్చె



యూరోపియను షిర్డికొకనాడు వచ్చి
ఈరీతిగా తాను హితమును వినక

గాయాలతో జేరె కడకు 'నాస్పత్రి'
సాయిమాటకు లేదు సరియౌ జవాబు

రాబోవు ఆపదలన్నియున్ తెలిసి
తాబూని చెప్పును తగదంచు సాయి

వినకపోతే 'ఖర్మ' విభునిదా తప్పు
విని కాచుకున్నచో వెలయును సుఖము

## పాము గండం - బాబా సాయం

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

'బాలామిరీకరు' పనిమీద 'చితళి'
తలచెను పోవంగ దారిలో తాను

బాబాను దర్శించ వచ్చె షిర్డీకి
బాబాకు మ్రొక్కగా వాని దీవించి

పాము పడగ వోలె వారిహస్తమును
తాము చూపుచు సాయి దరహాస మొలక



పొడుగాటి బాబాను పొడగాంచగలవు
విడువడీ బాబాయు భీతిల్లకనిరి

అతనికి ఆ మాట అర్థంబు గాక
చేతులెత్తుచు మ్రొక్కె చేరంగ నెలవు

శ్యామాయు తోడొచ్చ చనె 'మిరీకరు'తో
తాము చేరిరి రాత్రి తలదాచుకొనగ

హనుమంతుని గుడిని అలిసి చేరారు
ఆనాటి రేయికి అట పవ్వళించ

బుస విని సర్పమున్ పోల్చి కేకేయ
చేసిరి సాయము స్నేహితుల్ అచట



చంపిరి పామును సాయమ్ము అయిరి
కంపించు 'బాలా'ను కాపాడినారు

శ్యామాయు తోడుండ సాయి దీవెనతో
పాము గండము తప్పె భక్తునికట్లు

భవితమ్ము తెలిసియు భగవంతుడైన
తావచింపగ రాదు తనవారి భవిత

అందుచే మనసాయి అటు పరోక్షముగ
అందించు సాయము ఆ భక్తులకును

యోగులకే గురుడున్నతుండనుచు
పొగడె 'బాలా' తాను పురిషిర్డి వీడె



## హేమాడ్ పంత్ అనుభవం

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

సచ్ఛీలి 'హేమాడు' సాయినాథునిది
సచ్చరిత్రమ్మును చక్కగా వ్రాసె

దాని చదువువారు ధన్యులై సాయి
ఘనజీవితమ్మును కాంచగల్గెదరు

బాబాను వేడిన బలుసంపదిచ్చు
బాబానె శరణన్న వదిలించు బాధ

బాబా పదముబట్ట పాయకనిచ్చు
చేబూని మోక్షము చింతయే లేదు

పూర్వదుష్కర్మము పోనీదు నరుని
సర్వోత్తముని వేడ సాయమైగాచు

జరిగింది ఒకసారి 'సాఠె' వాడాలో
గురువు పై ఒక చర్చకూడ స్నేహితులు

'హేమాడు' 'భోటే' తొ ఎంతొవాదించి
ఏమాత్రమాగక ఎదురు పల్కాడు

హారతి సమయమై ఆపిరి చర్చ
చేరి సాయికి మ్రొక్కి చెంత నిల్చారు



**ఓయి భోటే చెప్పు ఉన్నవాస్తవము**
**నీయా సఖుండేమి నీతొ వాదించె**

చిరునవ్వుతో సాయి చెప్పింది వినుచు
మరుమాట 'హేమాడు' మరచి పోయాడు

ఎక్కడో 'వాడా'లొ ఇదియంత జరిగె
ఇక్కడ ఈ సాయికెట్లు తోచింది

సర్వజ్ఞుడీ సాయి జరిగింది తెలియు
సర్వంబు అని తోచి సాగిల పడిరి



## నింబవృక్షం క్రింది దేవుడు

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

"భాయికృష్ణ" అను భక్తుడొక్కండు
సాయిచేరిన రీతి జతలేని గాథ

'అక్కలుకోట'లో అలరిన గురుని
చక్కగా పూజించ చనదల్చెనతడు

వాని స్వప్నంబున వచ్చెనా గురుడు
వినిపించెనీ కథ వింతగు రీతి

**నెలకొని యుంటిని నేను ప్రస్తుతము**
**తెలియుమా షిరిడిలో దీనులన్ గావ**



**ఇక్కడ రానేల ఇంతశ్రమేల**
**నిక్కము షిర్డిలో నీకోర్కెదీరు**

షిరిడి చేరిన భక్తశ్రేష్ఠుండు తానె
చరణదాసుండయ్యె సాయినాధునికి

నింబవృక్షము క్రింద నెలకొన్న గురుని
అంబుజమ్ముల వంటి ఆ పాదములను

చెక్కించి ఆతడు శ్రీ సాయినడిగె
చక్కంగ వాటిని స్థాపన చేయ

ఆ పాదముల క్రింద అతడు చెక్కించె
ఆ పరమ గురుపై 'అమరశ్లోకము'ను

నేడునూ షిర్డీలొ నిఖిల భక్తులును
కూడిన భక్తితో కొల్తురు వాని

## హరికానోబా ఆశ్చర్యం!

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

'హరికానొబా' యను నాతని కథను
ఎరిగింతు సాయికి ఇతడు భక్తుండు

తలపై 'జరీపేట' దాల్చెను తొడిగి
విలువైన పాదుకల్, విచ్చేసె షిరిడి

ఊది ప్రసాదము ఒసగిరి సాయి
అదిగొని భక్తితో అతనొచ్చె వెలికి

కొత్త చెప్పులు లేవు క్రుంగిపోయాడు
చిత్తమేదోలాగు చింతనుండేను



**సాయి కడకు జేర జరిగెనిట్లేల**
ఆయన చింతించె అంతలో జూచె

ఒక చిన్న బాలుడు ఒక కర్ర చివర
తాన్ కట్టి చెప్పుల దగ్గర జేరి

అరచుచు ఎలుగెత్తి ఆ బాలుడనెను
**హరి జరీపేటాను అతనికే ఇత్తు**

తనపేరు విని హరి దగ్గర జేరి
అనెను ఈ రీతిగ ఆ బాలుతోటి

**ఎవరు ఇచ్చిరి నీకు ఇవియన్ని దెలుపు**
**ఎవరు చెప్పిరి పేరు? ఎరిగించు మిపుడు**

**'హరికానొబా' యని ఆ సాయిబాబ**
**అరువంగ జెప్పిరి అరిచినానిట్లు**



**తలపై 'జరీపేట' దాల్చు సంగతియు**
**కాలి చెప్పుల గూర్చి కథకూడ వారె**

ఎరిగించిరని చెప్పి ఇచ్చెనాతనికి
మరుమాట లేకుండె మన 'హరి'కపుడు

సాయి నీవే తండ్రి సాయమ్ము మాకు
సాయినాథుని వేడె సాగిలిపడుచు

## ఊదీ ఉదంతం

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

బాబాకు ఇష్టమౌ వానిలో ఊది
ఆ బూది ధునిలోది ఆయె ప్రసిద్ధి



ఊదీ మహిమ ఎంతొ ఉన్నతంబయ్య!
అది దాల్చ భక్తులకందును మేలు

దాని గురించియే ధన్యతన్ చెబుదు
దాని వాడిన బాధ తగ్గునోరయ్య!

**రావయ్య కళ్యాణరామ! ఊదీని**
**నీవుతే శుభముగ నింపి గోతమున**

సాయినాథుని పాట సంగీతమవగ
హాయిగా వినుచుందు రఖిల భక్తులును

నిత్యాగ్నిహోత్రమై నెగడెడి ధునిని
అత్యంత నిష్ఠతో ఆయన నెరిపె

ఆ ధునిలోనిదే అయిన ఆ ఊది
బాధ తగ్గించును బాబాయె సాక్షి

నేటికీ వేలాది నీటితో ఊది
మేటి మందుగ త్రాగి మేలుగాంచేరు

## అగరొత్తుల బూదియే ఊది

**పల్లవి :**
శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**
'నారాయణా జాని' నమ్మెను, **'సాయి**
**తిరుగాడు దైవమై'** తీర్చు బాధలని



ఆతని మిత్రుడు అవిసె బాధిల్లి
అతనిని కుట్టంగ అడవిలో తేలు

మందులా ఆ ఊది మహిమ జూపించు
అందరి నమ్మకం అయినను అచట

ఎవరి చెంతను ఊది ఇంతైన లేదు
కావంగ భక్తుని కష్టంబునుండి

**'బాబా పటము'** వద్ద పడియున్నదైన
ఆ బూది తెచ్చారు అగరువత్తులది

వేడి, ఊదిని 'జాని' పెట్టెను నుదుట
గూడి మిత్రులతోటి గురుని ప్రార్థించె

ఊదిలా పనిచేసి ఊరటిచ్చింది
ఆ దివ్య మహిమకు అచ్చెరువొంది



పూజించినారట ఊదిలా బూది
నిజముగా పనిచేయు నిలుపు నమ్మకము

## మైనతాయిని కాపాడిన సాయి

**పల్లవి :**
శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**
'చాందోర్కర'ను వాడు సాయికాప్తుండు
అందుకే చెబుదును ఆతని కథను

ఆతని పుత్రికన్ అలనాడు సాయి
ఏ తీరు రక్షించె ఈ గాథ వినుడు

'మైనతాయా'మెయే ఆమె కాన్పవక
ఎనలేని బాధతో ఏడ్చుచునుండె



'జలగాము' పోగోరె సన్యాసి ఒకడు
పిలుతురు 'బువ' అంచు ప్రేమగా జనులు

పిలిచి వానిని సాయి వినజెప్పినారు
**'జలగాము' ముందుగా 'జామ్నేరు' పొమ్ము**

**హరతి పాటను మరియు ఊదీని**
**త్వరితంబుగా మైనతాయికి ఇమ్ము**

**తనవద్ద పైకమ్ము తగినంత లేదు**
అని బువా చెప్పెను ఆ **చింతవీడి**

**కదులుము** అనిచెప్పగా 'బువా' వెడలె
ఏది అయిన గాని ఎరుగు బాబాయె

అనియంచు 'జలగాము' ఆతండు చేరె
తనకేది దారని తలచె భక్తుండు

ఇంతలో 'టాంగా'ని ఎదుటగాంచాడు
అంత బంట్రోతిట్లు అడిగాడు దిగుచు

**నే'బువా' తోడ్కొనన్ నియమించ బడితి**
**నా బండిలో రండు నయముగా మీరు**

అందులో కూర్చుని ఆ 'బువా' చేరె
సందెవేళకు తాను 'జామ్నేరు' హద్దు

ఆ 'బువా' లఘుశంక అనిపోయి వచ్చి
ఏ బండి, బంట్రోతు నెరుగడే చూడ

వారివీరిని తాను 'వాకబు' చేసి
చేరాడు జామ్నేరు చివరికాతండు

'చాందోర్కరా'తని చక్కగా పొగడి
డెందంబు పులకించ దేవుని తలచె



ఊదీని 'బొట్టుగా' ఉవిదకు బెట్టి
ఉదకంబుతో మిగులున్నది ద్రాపె

హారతిపాటలు అచటి స్త్రీలంత
చేరి ఒక్కటె గొంతు చేర్చి పాడారు

ప్రసవించె సుఖముగా పడతియునంత
ఆ సాయి కృపజేత ఆమె తల్లయ్యె

వింతేమిటన 'బువా' వెడలుచున్నపుడు
**సంతసం 'టాంగాను' సమకూర్చినారు**

అనగ చాందోర్కరు అచ్చెరువంది
తను పంపలేదనె తనవారినెవని

మరి తన్ను దెచ్చిన మనిషి ఎవ్వండు?
కరుణాత్ముడా సాయి కాక పోయినచొ



## అన్నదానం ఆ సాయి మార్గం

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

అన్నిదానములలో అన్నదానమును
మిన్నని చెప్పెను మేలుగ సాయి

భిక్షాటనమునకు వెళ్ళగా వచ్చు
భిక్షను ఒరులకు పెట్టక తినరు

తొలినాళ్ళ ఇంటింట దొరికిన భిక్ష
కలిపి ఒక్కటి చేసి కడుపార బెట్టి

భక్తుల క్షుద్బాధ బాపిన పిదప
శక్తికై ఒక ముద్ద సాయి తింటారు



దరిజేరి భక్తులు తామే మసీదు
కోరి భిక్షనువేసి కొలిచేటి వారు

ఒక పాత్రలో వేసి ఒకటిగా కలిపి
ఒకసారి నైవేద్య మొనరించు 'విభు' కు

వేచిన ఆర్తులు విందుగా తినగ
తాచేరి భక్తుల ధన్యులన్ జేయు

శ్యామా, నిమోన్‌కరు సాహెబునాన
తాము వడ్డింతురందరు భక్తులకును

చిరునవ్వుతో సాయి చేయు వంటలను
అరయనా దృశ్యంబు ఆ జన్మ ఘనము

జొన్న అంబలి బెట్టు, అన్నంబు వండు
ఉన్న చక్కెర సాయి ఒండు పొంగలిని

భాష చాలదు దాని వర్ణించ నాకు
ఆ షిర్డినాధుని 'ఆట' యే యంత

అన్నము వండుచు ఆ సాయి ఉడుకు
అన్నమయ్యనొలేదొ అరయగానెంచి

మడిచి చేతుల మీద మాన్యుండు 'కఫని'
పెడుదురు చేతిని విభ్రాంతి కలుగ

శీతోష్ణముల గెల్చు సిద్ధుల మహిమ
మతికెక్కునే! కాదు మాయ ఎన్నడును

చొప్పదంటూ ప్రశ్న జూతము ఇచట
చెప్పుమన్నను సాయి చెందునెవ్వరిలో

శాకహారియ లేక సాయి మాంసమును
చేకొను వారలా చెప్పుడీ అనగ



ఏదైన తిను సాయి ఇతరుల కొరకె
ముదముగా భుజియించు మోహంబులేక

ఒకమాట వినరయ్య యోచించరయ్య
ఆకలి దప్పులు అందరి కొకటె

మితియున్న అందరిన్ మించు ఉత్తముడు
మితిలేక ఆకలిన్ మెలగు జంతువుగ

అన్నదానమునకై ఆకలుండుటయె
మిన్నయౌ పాత్రత మిత్రమా అనిరి

పెట్టువానికియట్లె పేర్మియున్ 'పైస'
గట్టియౌ అర్హత కలదేది వేరె?

పాత్రా అపాత్రతల్ వాదమ్ము కొరకె
పాత్రంబు ముక్తికి బాబా సుసూక్తి



## మహిమ చూప మని అడుగవలెనా

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

'కాకా మహాజను'గారు 'ధక్కరుకు'
నౌకరై కొలిచిరి నమ్మికతోడ

భృత్యుండు శ్రీసాయి పేర్మితో గొలుచు
అత్యంత శ్రద్ధతో అతనుండునంచు

ఎరిగిన ధక్కరు యేగి షిర్డీకి
అరయ సాయి మహిమ ఆతండు కోరె

తనవెంట గొని పోయె ద్రాక్షపండ్లతడు
తన కాన్కగా యిచ్చె తను భక్తి మ్రొక్కి



భక్తులందరికిని పంచిరి సాయి
యుక్తిగా ధక్కరు ఉంచె 'జేబు' నను

తన పండ్ల గింజలన్ తను దినలేక
తనయిష్టుడైయుండె తనుజేయు పనికి

సాయిచెంతకుజేరి సాగిలి మ్రొక్క
ఆయన మరికొన్ని అతనికిచ్చారు

వాటిని దినమన వద్దనలేక
ఎటులనో నమిలెను ఇష్టంబు లేక

తను తిన్న పండ్లలో ధక్కరుగారు
కనుగొన నమిలియూ గాంచరేగింజ

భక్తితో మ్రొక్కిన వానిని జూచి
భక్తుడా వింతను బడసినావు గద

అనునట్లు చూచిరి ఆ భక్తునికి
మనసు ఆనందాన మారాడకుండె

వింతలో వింతయా వింత ఏమిటన
అంతమంది జనుల అందరి పండ్ల

ఉన్నవి గింజలు ఒక్క భక్తునికె
ఎన్న ఒక్కటి లేదు ఇదెసాయి మహిమ

రాజే తలంచిన రాజ్యంబులోన
నిజముగా కొదవౌనె నింగియే దిగును



## చావడి ఉత్సవం

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

పందొంది వందల పది డిసెంబరున
మొదలయ్యె 'చావడి' ముందు ఉత్సవము

మసిజీదుతో పాటు మన సాయిబాబ
చేసిరి చావడి శ్రేష్ఠ వాసముగ

భక్తులు గూడుచూ పాడుచూ నేగి
భక్తితో జరిపేరు పరగ కన్విందు

స్త్రీలు పాడుచు గూడి చేసి నృత్యాలు
కొలుతురు సాయిని గొప్ప సంబరము



ఆ మహల్సాపతి ఆ సాయి కుడిని
అమరు తాత్యాయు తానాయన ఎడమ

ఛత్రంబుతో 'జోగు' చక్కగా నిలువ
చిత్రంపు రీవితో చేతురుత్సవము

తప్పెట్లు తాళాలు తక్కినవారు
గొప్పగా మ్రోగించి కూడెదరచట

పల్లకీ ఆశ్వంబు బాబా వెనుకనె
మెల్లిగా వచ్చును మెరియు చందమున

ఒంటిపై 'కఫసీ' తొ ఉత్తరీయముతొ
కంటికింపుగ సాయి కనిపించు నపుడు

కాల్చి బాణాసంచ కదిలెదరంత
నిల్చి బారుగ సాయి నిజభక్తులంత



కుడిచెయ్యి ఆడించు గురుడు ఆసాయి
వడిగ క్రిందకు పైకి వాద్యాను గతిగ

ఉదయ భాస్కరుడట్లు ఉన్న ఆసాయి
ఆ దీక్షితుని పూలనంది శోభించు

రంగు గులాల్ పౌడిన్ రాజిల్లు సాయి
హంగులన్నియు మన ఆనందమునకె

సాయి ఊరేగింపు చావడి జేర
ఆయన వలువలు అపుడు మార్చెదరు

తాత్యాయె బాబాకు ధరియింపజేయు
అత్యంత శోభతో అలరన్ 'తురాయి'

ఒక కిరీటంబును ఒప్పుగా దాల్చి
తాకూర్చొనును సాయి తన ఆసనమున

కస్తూరి తిలకమ్ము కడుప్రీతి దిద్ది
ప్రస్తుతింతురు సాయిబాబాను అంత

ఆ 'నిమోన్కరు' బట్టు అందమౌ 'ఛత్రి'
తాను కూడా 'జోగు' దాల్చిపళ్ళేరము

షోడశ ఉపచార శోభాయమాన
కడుఘనంబౌ పూజ గావించు పిదవ

హారతి భక్తితో అందరూ కొనిన
తరువాత మ్రొక్కుచు తను బోవు 'జోగు'

చివరగా తాత్యాయు చెప్పు వందనము
ఆ విధి బోదురు అందరిండ్లకును

తన పాన్పుపై సాయి తలగడలుంచి
తను నిద్రబోవును తల ఎత్తుబెట్టి



## సబ్‌కా మాలిక్ ఏక్

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

పుట్టుక తెలియదు ఉనికి తెలియదు
ఎట్టి బంధువు లేడు ఏ శత్రువైన

బాలయోగిగ నగుపడెను ఆతండు
తలకాచి రోగాలు తగ్గించె నతడు

పిచ్చివాడనుకొని వెక్కిరించారు
బిచ్చమెత్తుట చూచి వెగటు నొందారు

శాకహారతడనన్ సరికాదు ఆసాయి
చేకొను మాంసము శ్రేష్టమౌరీతి



ఇల్లువాకిలి లేవు ఇచ్చులు లేవు
ఇల్లాలు లేనట్టి ఈశ్వరుండితడు

ఆ మహాల్సాపతి ఆనాడు పిలువ
నామంబు ఆసాయినాధుండు పొందె

స్థిరవాసమేర్పడెన్ షిర్డిలో నిలిచె
గురుపూజలందెను గొల్చిరెల్లరును

తమవాడు అన్నారు తాము హిందువులు
తమ ఫకీరన్నారు తాము ముస్లిములు

ఆ మహాల్సాపతి నడ్డుకొన్నారు
తామంత కలిసారు తన్నారు వాని



వానికేమియు కాదు బాబా 'అరచిరి'
కనుగొనినారంత గాయాలు అపుడు

సాయి వీపున 'తట్లు' చక్కగా కనిరి
ఆయన మన బాధనందు శంకేల?

మనయందె లోపము మనభక్తిలోటు
'మనసులస్థిరములు మాటలు మెండు'

'ధుని' వెలిగించిరి దునుమ శంకలను
పూని తులసినుంచి పూజించినారు

వేషమేమొ 'ఫకీరు' విడిది మసీదు
భాష ముస్లిందది బంధువందరికి

కొన్నాళ్ళు గడిచాక గురువీతడంచు
అన్నారు చివరకు ఆ సాయినంత

పల్లకీ, గుర్రము బాబాకు గూర్చి
రెల్లరు రథమును ఏనుగంబారి

బాబాకు కుదిరించి బహు విధంబులుగ
బాబాను కొలిచారు భక్తులందరును

హారతులిచ్చినా ఆనందమౌన
నిరసించి తిట్టినా నేరమెంచండు

సాయి తొల్దొల్తలో సాఠెవాడాలో
'సాయిదర్బారు'ను జరిపేటి వారు



అటుపైన 'దీక్షితు' అను వకీలొకడు
బాట సాయిది పట్టి బాబాను కొలిచె

షిరిడిలో గడుపగా జీవితంబంత
కోరెను 'వాడా'ను కూర్చె దానికని

పదితొంది వందల పదిలోనె తాను
కుదిరించె దీక్షితు గొప్ప 'వాడా' ను

భక్తులు నివసించ బాబాను చూడ
భక్తితో దీక్షితు 'వాడాను' గట్టె

మేటి భవనమును మిక్కిలి భక్తి
కోటీశ్వరుడు 'బుట్టి' కోరి నిర్మించె



బాబా అనుమతిని బడసి నిర్మించ
'నాబస ఇది' అని నాథుడన్నారు

మనమంత సుఖముగా మనెద మిందుననె
అని జెప్పిరాసాయి ఆనంద పడుచు

గోపాలకృష్ణుని గొప్ప విగ్రహము
ఆపైన వెలయించ అనుమతిన్ వేడె

అంగీకరించారు అందుకు సాయి
పొంగుచు భవనము ఒనగూర్చె 'బుట్టి'

కాలమునాపంగ కాదు ఏరికిని
'కాలుడు ఆగునా' కన్నీరు బెట్ట



## సీమోల్లంఘన చెప్పెను ముందె

**పల్లవి :**

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**

విజయదశమి నాడు విధిగ షిర్డీలో
ప్రజలంత చేతురు పండుగ తాము

'సీమ ఉల్లంఘన' చేతురు ప్రజలు
గ్రామాన గుమిగూడి కలుగ సంబరము

ఒకసారి ఆరోజు ఉడుపులు చించి
భీకరంబుగ కేక పెట్టారు సాయి

'లంగోటి' చించుచు రభస చేశారు.
కంగారు పడ్డారు ఘనభక్తులంత

హడిలిపోయిరి చేయునది ఏమిలేక
గడగడా వణికిరి కని దిగంబరుని

భాగోజి దుస్తులు బాబాకు కట్టి
**తగునా ఇదంతయూ దయజూపుమయ్య**

**పండుగ ఈరోజు భయభ్రాంతులైరి**
**అండ నీవని గొల్లు ఆర్తులందరును**

**'సీమ ఉల్లంఘన' చేయు ఈవేళ**
**ఏమయ్య దైవమా! ఇట్లు చేసెదవు**



**ఈమాట విని సాయి, ఇక్కడే జరుగు**
**'సీమ ఉల్లంఘన' షిర్డిలో అనిరి**

ఆరోజు ఎవరికి అర్థంబు గాక
కరుణగల్గెను చాలు కడతేరినాము

అనిమొక్కి బాబాకు ఆనందపడిరి
కనుకనే భక్తులన్ కమ్మును మాయ

'ఇటుక' నొక్కటి సాయి ఇష్టంబుతోటి
దిటవైన ఒత్తుగా దీర్చి కూర్చొనును

పగులంగ అదికూడ బాధతో అనిరి
**భోగ భాగ్యంబయి ఉన్నదీ ఇటుక**



**దీనితో నేటికి తీరింది ఋణము**
అనిసాయి తెలిపిరి అవసాన దశను

మర్మ భాషణములు మనబోంట్లకెపుడు
మర్మంబె, తెలియదు మన్నైనగాని

## మరణం మార్పిడి

**పల్లవి :**
శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**
జబ్బుతో **'శ్రీరామచంద్ర పాటీలు'**
నిబ్బరం గోల్పోయి నీరసించాడు



ప్రాణాలపై ఆశ వదిలి పెట్టాడు
గణియించుచుండెను కల్గు రోజులను

బాబా అతని జూడ వచ్చారు అపుడు
**బాబా తెలుపుము నా బ్రతుకు ఎన్నాళ్ళు**

దీనుడై అడుగంగ దీవించి అనిరి
**నేను నీచావును నిలిపివేశాను**

**చింపివేసితి చీటి చింతించవలదు**
**ఇంపుగా జీవింతువికపైన నీవు**

**పందొంఎదివందల పద్దెందిలోన**
**చెందు 'తాత్యా'మృతి చింత అందులకె**

**విజయదశమినాడు విగతజీవుడగు**
**నిజముగా, ఈమాట నీవుదాచాలి**

**'రామచంద్రుడు'** తాను లబ్ధిపొందియును
తమమిత్రుకై చింత తగిలియున్నాడు

బాబా అనిన నెల భాద్రపదంబు
రాబందులా వచ్చి రప్పించె భయము

పందొందివందల పద్దెందిలోన
పదినెంది దినమున భాద్రపదమున

తాత్యాకు నాడియు తగ్గుచునుండె
నిత్యంబునా సాయినే స్మరియించె



సాయిబాబాకునూ జ్వరము వచ్చింది
భయపడుచుండిరి భక్తులిద్దరును

విజయదశమినాడు వింతగా సాయి
నిజభక్తు మరణము నేర్పుగా నాపె

తనభక్తునికి ప్రాణదానంబు చేసి
కొనినారు సాయియే కూడు మృత్యువుని

ఒకరి మరణమును ఒరులెవ్వరైన
చేకొనుటెరిగిరా సిద్ధమై వారు

సాయి తలంచిన సాధ్యమేదైన అన్ని
ఆయన భక్తుల ఆపదల్ బాపు



## కలలోనైనా సాయిని చూస్తే చాలు

**పల్లవి :**
శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**
కలలో 'దాసుగణుకు' కనిపించి సాయి
తెలిపిరి ఈరీతి తెలవారు వేళ

**కూలిపోయె మసీదు గొడవ చేయుచును**
**తలనొప్పి అయ్యారు తాము 'వర్తకులు'**

**సీమ వీడితి నేను చేరుకో షిర్డి**
**నామీద కప్పుము నానావిరులను**



పండరీపురమును వదలి రమ్మంటు
గుండె జారెడి జాబు కూడ చేరింది

చేరి శిష్యులతోడ షిరిడి ఆతండు
విరులతో కప్పెను విభుని దేహమును

అన్నదానము చేసి ఆ సాయిపేర
కన్నీటితో సాయి 'కర్మంత' చేసె

'శ్యామా' జనని భ్రాత సజ్జనుండొకడు
'మామ లక్ష్మణజోషి' బాబాను గొలుచు

అదె రోజు జోషికి అవుపించె సాయి
**ఇది విను లేచి నీవిచటకు రమ్ము**

మరణించినానని మ్రాన్పడినారు
త్వరగ లెమ్మిచటకు తరలి రావయ్య!

హారతి పూజలు అందించువారు
లేరు రోదించుచు, లేక భోజనము

ఉన్నారు, రమ్మని యోగీశ్వరుండు
అన్నారు లేచెను ఆ 'జోషి' యంత

చేరెను సాయిని చివరి చూపైన
ఎరుగక రోదించె ఇలక్రుంగినటుల

అయిననూ దుఃఖము నాతడు మ్రింగి
సాయి ఆజ్ఞను తాను జరిపాడు అమలు



## సాయి ఎలా స్వర్గస్థులయ్యారు

**పల్లవి :**
శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**
దేహంబనిత్యము దేవునికైన
దేహంబు వీడక దీరదు, నిజము

మార్పులు చెందుచు మట్టిలో గలియు
మార్పుకై వగచుట మాయ కాకేమి?

ఈశ్వరుం డొక్కడే ఎరుగుమో రయ్య!
శాశ్వతుండాతడు జనకు డందరికి



చావు పుట్టుకలకై చలియించ రాదు
జీవికి తప్పవు చెప్ప నా 'గీత'

సాయినాధుని మాట జ్ఞప్తిని యుంచి
ఆయనన్ ధ్యానించి ఆ బాట గొనుడు

శ్రేష్ఠులు చేసెడి చెప్పెడి పనులె
ఇష్టమై చేతురు ఎల్ల మానవులు

అవతార పురుషులు అందుకే తాము
అవనిలో చేతురు అందరి మేలు

పరమాత్ముడయ్యును వాసుదేవుండు
జరిపె కర్మలనెల్ల శాస్త్రంపు విధిని



రప్పించి 'వజె' చేత 'రామ విజయము'
గొప్పగా చదివించి గురువు విన్నారు

నాల్గుమారులు దాని చదివెను అతడు
కల్గి జాలిని 'చాలు' కడకు అన్నారు

ఆత్మానుసంధానులౌచు శ్రీసాయి
ఆత్మావలోకనమందు నున్నారు

ఆగదు కాలము అనిచెప్పినట్లె
వేగమే వచ్చింది విజయదశమియు

హారతి మధ్యాహ్నమందు ఇచ్చాక
**మీరు ఇండ్లకు పొండు మీపండగనిరి**

సాయి ఆజ్ఞను బట్టి చనిరి ఇండ్లకును
చేయునదియు లేక చింతతో జనులు

ఛీకొట్టినా గాని శిష్యుడెన్నడును
తాకూడు, వీడడు తన 'గురుపదము'

ఆరీతి శ్యామాయు అతని మిత్రులతొ
దరియుండె సాయిని తాము వీడకనె

బిక్క మొగాలతో వేచియున్నారు
అక్కడే తామెల్ల ఆశ వీడకనె

పిలిచి వద్దకు, తొంది విడిరూప్యములను
ఆ 'లక్ష్మి షిండేకు అందించి సాయి



**నాకీ స్థలమ్మిక నచ్చుట లేదు**
**చేకొని నన్ 'బుట్టి' చేయించి నట్టి**

**మేడలో కొనిపొండు 'మేలు నాకదియె'**
మెడవాల్చిరటుచెప్పి మిత్రుని ఒడిలొ

'భాగోజి' పుణ్యమో పాపమోగాని
విగత జీవుండయ్యె విభుడాతని 'ఒడి'

గొంతులో తీర్థము గూడ పోదాయె
అంతతో ప్రాణాలు అటు గాలి కలిసె

దరి 'నిమోన్ కరు' డొచ్చి తనచేయివణుక
గురుని గొంతున బోసె కొద్దిగా జలము



దరిజేరి శ్యామాయు, తనగొంతు ఎత్తి
అరిచె 'దేవా' అని అతిపెద్దగాను

ఆడించి తన తల 'ఆహా' అనంచు
ఇడి కేక గురుడంత ఇలవీడినారు

భోజనంబులకని పోయినవారు
ప్రజలెల్ల వచ్చిరి పరుగులతోటి

రొమ్ములు పగులంగ రోదించినారు
తమ్ము వీడిన సాయి దైవంబు కొరకు

'పనికిమాలిన' తమ్ము వదిలి ఈశ్వరుడు
కొనిపోయె గురునంచు గోల బెట్టారు

ఎవరెంత ఏడ్చినా ఏమి చేసినను
అవని వీడిన వారు 'అదెపోక రారు'



ఎవరికి తెలియదు ఈ పాతమాట
ఎవరైన ఏడ్వరా! హితులు పోయినచొ

గీతలో చెప్పిన కృష్ణుని బోధ
ఏ తరమున గాని ఇచ్చును శాంతి

## జుట్టు జుట్టు పట్టుకున్న మూర్ఖులు

**పల్లవి :**
శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**
జనకుడు తమ నొగ్గి స్వర్గస్థుడైన
గొనకొని పోరెడి కొడుకుల రీతి

హిందూ ముసల్మాను లిరుమతస్థులును
అందె పోరిరి పెద్ద ఆగడంబయ్యె

‘ముస్లిము ఈసాయి’ మునుముందుగాను
ఇస్లాము రీతిలో ఇతని ‘పంపెదము’

మసిజీదు బైటనే మట్టి బూడ్చెదము
‘మసిజేతుమందరిన్’ మాట కాదనిన

హిందువులతొ యుండి హితుడౌచు కాచి
అందరి దేవుడై ఆరాధ్యుడయ్యె

పుట్టుక తెలియని పుణ్యాత్ముడితడు
ఎట్టివాడయిననూ ఇతడె మావేల్పు

జరుపుదుమితనికి సంస్కారములను
పోరుకైనను సరే ‘పుట్టిముంచెదము’



‘సిగపట్ల’ కొచ్చిరి ‘ఛీఛీ ఇదేమి’
నగుబాటు అని చెప్పినారు విజ్ఞులును

సర్దిచెప్పిన, వారు సరెఅట్లె అనిరి
నిర్దయులందరు నీతి విన్నారు

‘బుట్టీ’ నిలయమందు పూడ్చి గోరీని
కట్టారు అందరి కన్నులు చెమర

మురళీధరునికని ముందుగా ‘బుట్టి’
సరియన్న స్థలమదే **‘సాయిసమాధి’**

ఎట్టకేలకు అంత హితుని విగ్రహము
‘బుట్టీ’ భవనమున పూని యుంచారు



నేటికీ భక్తుల నేత్రంబులకును
సాటిరానీ విందు సాయి విగ్రహము

నాలుగు వేళల నయముగా చేరి
కొలుతురు హారతి కుదిరించి జనులు

హారతి వేళలో అందరూ తుదిని
గురుని ‘అజా’ అనుకొనగ పిల్చేరు

## నేకూర్చుంటా నువుదిగిపో

**పల్లవి :**
శ్రీసాయి దయజూపి, ‘చెప్పరా’ అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**
‘నానావలీ’ కథ నరులకు బోధ
నొనరించు శాంతమే ఉత్తమ గుణము



ఆతడు ఉద్రేకి అరయడు మంచి
మతికొచ్చినది చేయు మన్ననే లేదు

సాయి తానొకనాడు జ్ఞానపు బోధ
చేయుచుండిరి తన శిష్యమండలికి

అందరి మధ్యలో ఆసీనులైరి
‘హుందాగ’ రాజులా ఉన్నారు సాయి

ఉన్నతాసనముపై ఉన్న బాబాను
మన్నన లేకుండ మాట్లాడినాడు

**నాకేల ఈ ‘నేల’ నాకేమి కొదవ**
**నీకొక్కడికి ఏల నిండు ఆసనము**

**నీతులు చెబుతావు నేచూతునిపుడు**
**చేతల జూపుము చెప్పేది అంత**

అప్పటికప్పుడు ఆసనం వీడి
చెప్పిరి ఈరీతి శ్రీసాయిబాబ

**నేలపై కూర్చుందు నేను నీకిత్తు**
**చెలిమితో ఆసనం చింతేల నీకు**

ఆసనం బెక్కెను ఆతండు అట్లె
ఆ సాయి నేలపై ఆసీనులైరి

నిర్వైర బోయిన నిజభక్తులెల్ల
సవ్వడి సేయక సాయిని వినిరి



కొంతసేపయినాక కూర్చున్న 'నానా'
అంతలో దిగిపోయి అన్నాడు ఇట్లు

**నీఆసనము వద్దు నీవె చేకొనుము**
**నీ ఆన ద్వేషమ్ము నీపైన లేదు**

ఈ గాధ తెలుపును ఈనీతి మనకు
చేగొన్న కరుణయే చీల్చు ద్వేషమును

మంచిపెంచును మంచి మమతను పెంచు
ఎంచి ఘనునిజేయు ఇదియే నిజంబు



## సమాధి

**పల్లవి :**
శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించెదను.

**చరణాలు :**
మురళీధరునికని మొదటనుకొనిన
ఇరవునే సాయికి ఈదల్చినారు

బుధవారమొచ్చింది ఉత్సవంబనిన
విధమున వీధుల పెను సంద్రమేమొ!

అన్నట్లు గొనిపోయిరా దేహమపుడు
ఎన్నడూ చూడని ఎరుగనిరీతి

మానవ మాత్రుల మరణంబు 'నిజము'
కనుగొనగలమె ఈ ఘటనలెందైన



గడిచి ముప్పదియారు గంటలు అయిన
విడలేదు 'మృదువును' విభుని దేహంబు

సాగుచున్నది నిద్ర సాయికన్నట్లు
చేగొని తొడిగిరి శిష్యులు 'కఫని'

'బాల సాహెబు'గారు 'భాటే'యు అపుడు
కలిసి 'ఉపాసినీ' గారితో వారు

ఉత్తర క్రియలను యొనరించినారు
ఉత్తమ శాస్త్రాల ఉన్నతీరుననె

సాయి సమాధిలో శాంతినున్నారు
ఆయన జీవించు అందరి మదిని

తలపులో జీవించు ధన్యాత్ములకును
కలదేమృతెన్నడు? కలనైన లేదు

సాయికి లేదయ్య చావు ఎన్నటికి
సాయిని మది నిల్ప సాక్షాత్కరించు

శ్రీరామచంద్రుడు శ్రీకృష్ణుడైన
వారి కాలంబున వసియించికూడ

నేడు భక్తులలోనె నిలిచియున్నారు
పుడమిలో నేటికీ పూజ్యులేవారు

సాయిని మరచినా స్వార్థంబు తోటి
సాయి ఎన్నటికైన జతవీడబోదు

❀ ❀ ❀



## నా అనుభవము

సాయి అనుభవము సమకూరె నాకు
సాయిపై నాఆన సత్యంబు చెబుదు

ఆ అనుభవమును ఆనాటి తలపు
నాఆన నిలిపెద నాలోనె నేను

నా నమ్మకము నాది నాకేల ఒరుల
పని ఏమి ఆ సాయిబాబాయె సాక్షి

అయిననూ ఒకమాట ఆలోచనొకటి
చేయరే విని నేను చెప్పెడి మాట

కుడిచేతి వాటము కూడి జీవించి
పడిపోయి ఆచేయి పక్షవాతముతొ

ఎడమ చేతితొ దీనినిటు, వ్రాయగలడె!
మిడిమిడి జ్ఞానము మించని వాన్కి



సాధ్యమా ద్విపదలో సాయిచరిత్ర?
సాధ్యమా వ్రాయంగ సామాన్యునికిని?

సాధ్యమా ముద్రించి చక్కగా 'పంచ'?
సాధ్యమా కుంటుచు చనెడి 'బాపనికి'?

సాధ్యమే సాధ్యంబు సాయిదీవెనచె
తథ్యము ఇవి అన్ని తప్పక జరుగు

శ్రీసాయి దయజూపి, 'చెప్పరా' అనగ
ఆ సాయికే మ్రొక్కి ఆలపించితిని.

**సమాప్తం**

**శ్రీసాయినాథార్పణమస్తు**
**ఓం నమో భగవతే సాయినాథాయ**



## ఆరతి

ఆరతి సాయిబాబా – సౌఖ్యాదాతార జీవా –చరణర జాతలీ
ద్యావ దాసా విసావా। భక్త విసావా
జాళునియా ఆనంగ। స్వస్వరూపీ రాహే దంగ
ముముక్షు జనదావీ । నిజడోలా శ్రీరంగ ॥డోళా॥ ఆ॥
జయ మనీ జైసా భావ । తయాతైసా అనుభావ
దావిసీ దయాఘనా । విసీ తుఝీ హీ మావ ॥తుఝీ॥ఆ॥
తుమచే నామ ధ్యాతా । హరే సంసృతీ వ్యథా
అగాధ తవకరణీ । మార్గ దావిసీ అనాధా ॥దావి॥ఆ॥
కలియుగీ అవతార । సగుణ పరబ్రహ్మా సా చార
అవతీర్ణ 'ఝూలాసే । స్వామీ దత్తదిగంబర ॥దత్త॥ఆ॥
ఆఠా దివసా గురువారీ । భక్త కరీలి వారీ
ప్రభుపద పహావయా। భవభయోౘ నివారీ ॥భయో॥ఆ॥
మాఝీ నిజద్రవ్యఠెవ। తవ చరణ రజ సేవా
మాగణే హేచి ఆతా। తుహ్మా దేవాధిదేవా ॥దేవా॥ఆ
ఇచ్ఛితా దీనచాతక । నిర్మలతోయ నిజసూఖ
పాజవే మాధవాయ। సంభాళ ఆపూళీభాక ॥ఆపూ॥ఆ॥